

కార్పొరేట్ భవనాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

హన్వాడ : తల్లిదండ్రులే దేవుళ్లని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల రెండో వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు మండలంలో కార్పొరేట్ భవనాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించామన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు మంచి విద్యను అందించి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు అంతేగాక హన్వాడ మండలాన్ని అభివృద్ధి పరచడమే తమ లక్ష్య మన్నారు. గ్రామంలో 90 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు.చెరువుని మినీ ట్యాంక్ బండ్ బతుకమ్మ సంబరాలకు నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ , జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి, హెచ్ఎం లక్ష్మణ్ నాయక్ ,సర్పంచ్ రేవతి, సత్యం తహసీల్దార్ భక్యా శ్రీనివాసులు, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 ఆదివారం 26 మార్చి 2023

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట: జెడ్పీటీసీ



గండీడ్ : మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని,తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని మండల జెడ్పిటిసి సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సల్కర్ పేట్ గ్రామంలో ఐదులక్షలమరియుజక్లపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకంలో మంజూరైన పదిలక్షలసీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంతమ్మ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు ఉప్పరి గోపాల్,నాయకులు భీమయ్య వెంకట్రాంరెడ్డి,దస్తయ్య, తదితరులుపాల్గొన్నారు.

నేడు జిల్లాకు జనచైతన్య యాత్ర

- ఉమ్మడి జిల్లాలో మూడు రోజుల పర్యటన
- కార్పోరేటు శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు
- యాత్రను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ. రాములు



జన చైతన్య యాత్ర కొనసాగేది ఇలా..

ఈనెల 24న నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఉదయం 11 గంటలకు మొదలయ్యే యాత్రను పీబీఎం, జాన్‌వెస్లీలు ప్రారంభించారు. ఆతర్వాత కామారెడ్డి, మెదక్ సంగారెడ్డి, వికారాబాద్ మీదగా మహమ్మదాబాద్ మండలం నంచర్ల దగ్గర పాలమూరు చేరుకుంటుంది. 27న కోయిల్‌కొండ, నారాయణపేట మీదగా గద్వాల జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. 28న గద్వాల నుండి పెబ్బేరు వనపర్తి నాగర్‌కర్నూల్ జిల్లాకు చేరుకుంటుంది. నాగర్‌కర్నూల్ నుండి 29న హైదరాబాద్‌కు చేరుకొని అక్కడ బహిరంగ సభతో యాత్ర ముగుస్తోంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కార్పోరేటు శక్తులకు ఊతం ఇచ్చి కార్మిక రైతాంగానికి వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తోంది. సంక్షేమం,మత సామరస్యం,ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయం జరిగే పోరాటాలకు రాజకీయాలకు అతీతంగా మద్దతు లభిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర ధరలు పెంచి సామాన్యులపై భారాలు మోపింది. ముఖ్యంగా గ్యాస్ ధరలు మూడు రెట్లు పెంచి నడ్డి విరిచింది. ముఖ్యంగా అధిక లాభాలను చేకూర్చే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేటు శక్తులకు దారాదత్తం చేస్తోంది. బీఎస్ఎన్ఎల్, పోస్టల్ రైల్వే, విమాన యానం వంటి అతి ముఖ్యమైన రంగాలు ఇప్పటికే ప్రయివేటు పరం చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. బీజేపీ అధికారంలో వస్తే... ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు సంగతేమో కాని ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. పెద్దనోట్ల రద్దు తర్వాత సామాన్యులకు ఉపాది చిరుద్యోగుల బవితవ్యం, ప్రశ్నార్థకంగా మారంది. ఆధాని, అంబానీల ఆదాయం లక్షల కోట్లకు చేరింది. ఈ తేడా ఉండొద్దని మత రాజకీ యాలకు పాతరేసి లౌకికతత్వాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర ముందుకు వస్తోంది. ఈ యాత్రకు ప్రతి ఒకరు సంఘీబావం చెప్పాలని సీపీఐ(ఎం) కోరుతుంది.

బీజేపీ మతోన్మాద కార్పోరేటు విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడానికే ఉమ్మడి జిల్లాకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్య యాత్ర నేడు మహబూబ్‌నగర్ జిల్లాకు చేరనుంది.జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా వికారాబాద్ జిల్లా నుంచి నంచర్ల దగ్గర జిల్లాలోకి ప్రవేశించనున్నది. ఈ యాత్రలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్, కమిటీ సభ్యులు వెంకటరమణ,రమా,యాత్రకు కోఆర్డీనేటర్‌గా వ్యవహరిస్తున్న డీజీ నర్సింగ్‌రావులు రానున్నారు. ఈసందర్బంగా జిల్లాలో ఉన్న పార్టీ సభ్యులు, వివిధ ప్రజాసంఘాల వారు, సానుభూతి పరులు పాల్గొనాలని పిలుపునిస్తున్నారు. .

లౌకికతత్వాన్ని కాపాడాలి



సీపీఐ(ఎం) అఖిల భారత కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలోకి జన చైతన్య యాత్ర వికారబాద్ జిల్లా నుంచి నంచర్ల దగ్గర మహబూబ్‌నగర్ ఆదివారం చేరుకుంటుంది.లౌకిక తత్వాన్ని కాపాడాలన్న లక్ష్యంతో యాత్రను చేస్తున్నాం. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న లౌకిక వాదులు, మేధావులు, మహిళలు, విద్యార్థులు, యువత పార్టీల కతీతంగా సంఘీబావం చెప్పాలని కోరారు.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

లక్ష్మికి డాక్టరేట్



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన కోర్పా లక్ష్మికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. జోగిని వ్యవస్థపై ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకృష్ణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. లక్ష్మి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. దళిత నిరుపేద కుటుంబంలో జన్మించారు. చిన్నపుడు సొంతూళ్లో చూసిన జోగినిల జీవితం ఆమెను చలింపజేసింది. దీంతో తన పరిశోధన అంశంగా ఇప్పటి వరకు ఎవరూ ఎంచుకోని లిజోగినిలి ఎంచుకున్నారు. ఇలా లిది జోగిని సిస్టం ఇన్ తెలంగాణ ఏ సోషియో, ఎకనామిక్ అండ్ కల్చరల్ స్టడీ1956-2010 పేరిట పూర్తి చేశారు. సమాజంలో దళిత, నిరుపేద మహిళలు జోగిని వ్యవస్థ ద్వారా ఎలా లైంగిక దోపిడీకి గురయ్యారు, అప్పటి నుంచి వారి జీవితంలో వచ్చిన మార్పులు, తదితర అంశాల్లో లక్ష్మి పరిశోధనలు చేశారు. ఇటీవల ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ కె.రామకృష్ణ, ప్రొఫెసర్లు అంజయ్య, ఇందిర, అర్జున్ రావు, జరీనా పర్వీన్, తదితరులు లక్ష్మికి పట్టాను అందజేశారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇంటర్ విద్యా శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా లక్ష్మిని కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, బంధువులు అభినందించారు.

రైతుల దీక్షను భగ్నం చేస్తున్న క్వారీయజమాని

నవ తెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

.కురుమూర్తి గుట్ట పైన తవ్వుతున్న క్వారీని మూసి వేయాలని శాంతియుతంగాపక్షం రోజులుగా రైతుల చేస్తున్నదీక్షలనువారి యజమాన్యం వారి అనుచరులతోఅమ్మపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్ ద్వారా టెంట్ ను కూల్చివేయడం జరిగిందివారి టెంట్ ను కూల్చివేసిన వ్యక్తులపైచర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్బీఎస్పీ మండల అధ్యక్షులు రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకురుమూర్తి స్వామి చరిత్రకు కనుమరుగయ్యే విధంగా అమ్మ పూరి గుట్టకు వారితో కూడా కావాలా ద్వారా కురుమూర్తి స్వామి దేవస్థానంఉన్న మూల విగ్రహం అదురుతుందనిరైతుల పంట పొలాలుపూర్తిగా దెబ్బ తింటున్నాయని బోర్లు వేసుకున్న ఓడిపోతున్నాయని తెలిపారు. ఈనెల 8వ తేదీ నుండిచుట్టుపక్కల రైతులు శాంతియుతంగా దీక్షలు చేపడుతుంటేక్వారీ యజమాన్యంమరియు అమ్మపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దామోదరంవారిపై బెదిరింపులకు పాల్పడడం జరిగింది.అయినా రైతుల దీక్షను కొనసాగించడంతోఆగ్రహం చెందిన దామోదర్ ఈరోజుదీక్షను ధ్వంసంచేశారు.ఇలాంటి బెదిరింపులకు రైతులు ప్రజాసంఘాల నాయకులు ఎప్పుడు భయపడేది లేదనివారు హెచ్చరించారు. అమ్మాపూర్ మాజీ సర్పంచ్ దామోదర్ .అతని అనుచరులు రాములు.రాములు కుమారులపై.చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

మహిళలపై అరచకాలను ఆపాలని తహసిల్దార్ కు వినతి

హన్వాడ : సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసలను అరికట్టాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మండల అధ్యక్షురాలు గోనెల సునీత ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కార్యదర్శి డి వెంకటేశ్వరమ్మ హాజరై మాట్లాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి నెల గ్రామాలలో మహిళలను చైతన్య పరిచి వారి హక్కులను కాపాడుకోవాలని సూచించడం జరుగుతుందని అన్నారు పని ప్రదేశంలో మహిళల పట్ల లైంగిక వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. ఆకాశంలో సగం అనే నినాదంతో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్న ఈ సమయంలో పురుషులు వారి పట్ల హింసలు చేయడం సమంజసం కాదన్నారు. అనంతరం తహసీల్దార్ భక్యా శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సలీమా బేగం, జాంగిర్, బి లక్ష్మి బాలమణి, ప్రభావతి, లక్ష్మమ్మ సత్యమ్మ, చిన్నమ్మ అంజలమ్మ ,యాదమ్మ ,, హన్వాడ పెద్దదర్పల్లి ,సలూన్ పల్లి ,చిన్నదర్పల్లి మహిళలు పాల్గొన్నారు.

నేడు అమ్మ పాద పూజ కార్యక్రమం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదివారం ఉదయం 10 గంటలకు కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా అమ్మ పాదపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తెలిపారు.ఇప్పుడున్న సమాజానికి అమ్మ యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని తెలియజేసే ప్రయత్నంలో భాగంగా నవమాసాలు కనిపెంచిన అమ్మ ఋణం కొంతైనా తీర్చుకునే గొప్ప అవకాశం కాబట్టి సర్పంచులు ఎంపిటీసిలు ఉప సర్పంచులు డైరెక్టర్లు నాయకులు ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా సోదరులు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తులతో విచ్చేసి ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ముదిరాజ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఎన్నిక

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఎన్నిక జరిగింది. శనివారం గాయత్రి ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఎన్నికల ద్వారా ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటేష్ ఆశన్న ఎన్నికగాక 27 మందితో జిల్లా కమిటీ ఏర్పాటు చేయబడింది. ఎన్నికల నిర్వాహకులుగా ఏ పరిపూర్ణం వాకిటి అశోక్ శేఖర్ నరసింహ వ్యవహరించారు. ముదిరాజ్ జర్నలిస్టుల సమస్యల కోసం ఈ అసోసియేషన్ పని చేయాలని అందరూ కోరారు.

రుణ ధాన్యాలు మినిట్స్ పై అవగాహన

నవతెలంగాణ - మిడ్జిల్

గర్భవతులు బాలింతలు సేంద్రీయ ఎరులతో పండించిన కూరగాయలు ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడి టీచర్ రాణి అన్నారు. శనివారం మండలంలోని మసి గుండ్లపల్లి అంగన్వాడి సెంటర్లో బాలింతలకు, గర్భవతులకు, పిల్లలకు, రుణ ధాన్యాలు మినిట్స్ పై అవగాహన కల్పించారు. తృణధాన్యాలు ఆహారం తీసుకుంటే రక్తహీనత నివారించుకోవచ్చని అవగాహన కల్పించారు. శుద్ధి చేసిన మంచినీరు వేడి వాటర్ తాగాలని తెలిపారు.

జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఊడిత్యాల పంచాయితీ ఎంపిక

నవ తెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీకి, మహబూబ్నగర్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో ప్రశంస పత్రాన్ని గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్‌కి అందజేశారు. అదే విధంగా ఉడిత్యాల గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ ఎంపికైన సందర్భంగా రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి చేతుల మీదుగా మెమెంటో ఉడి త్యాల గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ అందు కున్నారు. మహబూ బ్నగర్ జిల్లా బాలానగర్ మండలంలో 37 గ్రామ పంచాయతీలలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఉడిత్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ ఎంపికైనట్లు మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు తెలిపారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో ఉ డిత్యాల గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడంతో తమకెంతో ఆనందంగా ఉందని ఆ గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

హోరా హోరీగా సాగిన బాలానగర్ సంత వేలంపాట

నవ తెలంగాణ బాలానగర్



బాలానగర్ గ్రామ చాయితీ కార్యాలయంలో సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలానగర్ వార్డు సభ్యులు బత్తుల భాస్కర్ గౌడ్ శేఖర్ ల మధ్య నువ్వు నేనా అన్నట్లు సాగింది. వేలంచివరిగా 5,01000/- రూపాయలకు సంత బజార్ ను వేలం లో దక్కించుకున్న శేఖర్ రెండవ స్థానం లో నిలిచిన భాస్కర్ గౌడ్ 500000/- రూపాయలతో దక్కించుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గిరిధర్ రావు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

24 గంటలు ప్రజలకు సేవ చేస్తున్న : మంత్రి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మంత్రి ఫామ్ హౌస్ లో మహబూబ్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కడో వెనుకబడిన మహబూబ్‌నగర్ నేడు తెలంగాణ రాష్ట్రంలో అందరి దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో ఎంతో కష్టపడి ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. ఐటీ కారిడార్ ప్రారంభించి ఇప్పటికే అనేక పరిశ్రమలు వచ్చాయని త్వరలో మరిన్ని పరిశ్రమలు వస్తాయని తెలిపారు. ఇక్కడి నిరుద్యోగులకు ఇక్కడే చేతినిండా పని కల్పిస్తున్నామని వారు అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటీ కారిడారిపై విషం చిమ్ముతున్నారని వారు ఆరోపించారు. అన్ని పరిశ్రమలు కాలుష్యంతో కూడుకున్న అయితే చేస్తున్నాడని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వారి ఆరోపణలకు తగిన సమాధానం జరుగుతున్న అభివృద్ధి ప్రజలే చెబుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు జరుగుతున్న ప్రతి అభివృద్ధిని ప్రజల వరకు చేర్చవలసిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, డీసీసీబీ వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివరాజు, వినోద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 2023- జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన 27 గ్రామ పంచాయతీలకు పురస్కారాలను ప్రదానం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో 27 గ్రామపంచాయతీలు జిల్లా స్థాయి అవార్డులకు ఎంపిక చేశారు.కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టర్ రవి నాయక్, స్థానిక సంస్థలు, రెవిన్యూ ఆదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ జ్యోతి, ఆర్డిఓ అనిల్ కుమార్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు ,ఎంపీపీలు, జడ్పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి: అఖిల పక్ష నాయకులు



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జ్ చేత విచారణ జరిపించాలని, నిందితులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అఖిల పక్ష నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు డిమాండ్ చేశారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నిఖితకు న్యాయం జరగాలని అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ పట్టణ బంద్ చేశారు. అనంతరం కాంగ్రెస్ సీపీఐ,సీపీఐ(ఎం),టిఆర్ఎస్, టీడీపీ అన్ని పార్టీలు కుల సంఘాల ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ నిఖిత మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని నిఖిత మృతిపై సిట్టింగ్ జర్జిచే విచారణ జరిపించి, నిందితుల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎంపీలు ,ఎమ్మెల్యేలు , ప్రభుత్వ అధికారులు గా చలామణి అవుతున్న నాయకులు నేడు అదే వర్గానికి చెందిన ఒక ఏడో తరగతి చదువుతున్న నిఖిత మృతిపై ఎందుకు అందించడం లేదని ప్రశ్నించాలి. నాగర్ కర్నూల్ లో ఉన్న ప్రజా ప్రతినిధులకు, పోలీసులకు వ్యవస్థ నడ పడంలో విఫలమయ్యారని వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిఖిత మృతిపై ఒక స్పెషల్ ఆఫీసర్లు పెట్టి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.నిఖిత మృతిపై అభియోగం పొందుతున్న రామలింగారెడ్డి,గీతలను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ ,వివిధ కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)




నవతెలంగాణ-గండీడ్/మహమ్మదాబాద్

మండలంలోని జూలపల్లి గ్రామంలో బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక,రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న జన చైతన్య యాత్ర (బస్సు యాత్రను) జయప్రదం చేయాలని శనివారం పోస్టల్ విడుదల చేశారు.కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు కిల్లె గోపాలు,సీపీఎం జిల్లా కార్యదర్శిఏ.రాములు జిల్లా కమిటీ సభ్యులు జీ.నర్సింలు పాల్గొని,సీపీఎం తలపెట్టిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కార్మిక కార్మికులు ప్రజలు యువతరం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో రాజు, శివ,వెంకటేష్,అంజయ్య, భీమయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మచన్‌పల్లి దగ్గర సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మొహన్ మండల నాయకులు హన్మంతు, రాజు, శివానిల ఖాదర్ తదితరులు జనచైతన్య యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఏ రాములు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకిస్తూ సంక్షేమం ,సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 27 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయి .ఇందులో భాగంగా మార్చి 26వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు వికారాబాద్ నుంచి నంచర్ల గేటు ,మహమ్మదాబాద్, హన్వాడ మండల కేంద్రాల్లో సభలు జరుపుకొని సాయంత్రం 6 గంటలకు మహబూబ్ నగర్ పట్టణంలో గడియారం చౌరస్త లో సభ 27మహబుబ్ నగర్ రూరల్ గ్రామాలైనా కోడూరు గెట్ .రామ చంద్రపురం మణికొండగ్రామాల మీదుగా కోయిలకొండ మండలం చేరుకుంటుందన్నారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకికవాదులు మేధావులు అభ్యుదయవాదులు పాల్గొని జనచైతన్య యాత్రలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు

హన్వాడ : మండల పరిధిలోని మునిమోక్షం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ జన చైతన్య యాత్ర పోస్టర్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నాం బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముగాస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదరికం 22 కోట్లు ఉంటే నేడు 50 కోట్లకు పైగా పెరిగిపోయిం దన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వై లక్ష్మయ్య ,బాలయ్య, వెంకటయ్య, ఆనందం, శ్రీను చిన్నయ్య, నరసింహ, చంద్రయ్య, సుక్కయ్య, వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మతోన్మాద కార్పొరేట్ ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలో జన చైతన్య యాత్ర గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 29 వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర అన్ని





జిల్లాలను కలుపుకొని ప్రజలను మమేకం చేసి బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టడానికి సిపిఎం తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య యాత్ర ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్పొరేట్ విధానాలను వ్యతిరేకంగా సంక్షేమ మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు మేధావులు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. మార్చి 26 సాయంత్రం ఐదు గంటలకు మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ చౌరస్తా దగ్గర ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , జాన్ వెస్లీ మరియు బృందం హాజరవుతున్నారని మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు అనంతరం గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డల మధు చెన్నయ్య యాదయ్య ,శ్యామ్, వెంకట్ రెడ్డి, లాలమ్మ వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు సీపీఐ(ఎం) పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యురాలు అనురాధ కోరారు. శనివారం క్రిస్టియన్ పల్లి, డబుల్ బెడ్ రూమ్స్ దగ్గర జనచైతన్య యాత్ర సందర్భంగా సీపీఎం మహబూబ్ నగర్ టౌన్ కమిటీ సభ్యురాలు అనురాధ ఇంటి ఇంటికి తిరిగి జనచైతన్య యాత్ర విజయవంతం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్మమ్మ నర్సింగ్ రావు, జములమ్మ, కొండమ్మ, రేణుక, అంజలి, సుల్తాన, వెంకటమ్మ మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



జడ్చర్ల టౌన్ : జడ్చర్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం. జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని రాష్ట్ర నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు,ఎంపీటీసీలు, సర్పంచులు, ఏఎంసీ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు ,కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, యువకులు అందరూ కలిసి చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్, లో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి , హాజరయ్యారు. ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించామన్నారు. ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి కార్యకర్తను కలవడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలకు ఓట్లు అడిగే అర్హత కూడా లేదన్నారు, ఒక్క జడ్చర్ల నియోజకవర్గం లోనే సీఎం రిలీఫ్ ఫండ్, కింద 50 కోట్ల రూపాయలు, పేదవారికి అందించామన్నారు. ఈసారి జరగబోయే ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.


నిరుద్యోగులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం

నవతెలంగాణ- మహబూబ్ నగర్



నిరుద్యోగులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని , కే చంద్రశేఖర రావు అంటే తెలంగాణలో పబ్లిక్ పరీక్షలను లీక్ చేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని ఎంఎస్‌యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ఆరోపించారు. శనివారం టిఎస్పిఎస్ పరీక్షల లీక్కుకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని నిరసిస్తూ ఆయన శవ యాత్ర న్యూ టౌన్ నుండి డి ఈ ఓ కార్యాలయం ఎర్ర సత్యం చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు సాగింది. అక్కడ జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించు కున్న తెలంగాణలో ఏడు సంవత్సరాల తర్వాత వచ్చిన ప్రభుత్వ నోటిఫికేషన్లు పకడ్బందీగా నిర్వహించడంలో ఘోరంగా విఫలమౌతున్నారని వారు ఆరోపించారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే అంతవరకు ఎన్ఎస్‌యుఐ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పార్టీ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి లక్ష్మణ్ యాదవ్ యశోద కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలి



మహబూబ్ నగర్ : పెన్షనర్ల సమస్యలను పరిష్కరి ంచాలని, నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్మెంట్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాందాస్, నరసిం ఒహ ,సంఘ కార్యదర్శి ఎస్.కిష్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లు సకాలంలో జీతాలు రాక అనేక ఇబ్బం దులు పడుతున్నారని,మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని హెల్త్ స్కీము సక్రమంగా అమలు కాకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు కె.రామదాసు ,ప్రధాన కార్యదర్శి బి.నర్సింహా,గౌరవ అధ్యక్షులు కె.ఆంజనేయులు,కోశాధికారి పి.మృత్యుంజ యరాజు, ఎన్. కిష్టయ్య, వల్లభాపురం జనార్ధన,ఉపాధ్యక్షులు జి.రాములు ,కొత్వాల్, కార్యదర్శి బి.నాగ రాజు, సీనియర్ నాయకులు వాసుదేవ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉసెనయ్య, హనుమంతు,సాయన్న,ఈశ్వరయ్య గౌడ్, రామలింగప్పా, శివాజీ, కృష్ణారెడ్డి,రాములు తదితరులు ఉన్నారు.

రాహుల్ గాంధీపై కేంద్రం కుట్ర పూరితంగా కక్ష సాధింపూ...

మహబూబ్ నగర్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తుందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై బిజెపి వ్యవహరిస్తున్న తీరు కరెక్ట్‌కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసిన రోజును చీకటి రోజుగా కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తుందని దీన్ని ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఖండిస్తున్నారని ఆయన అన్నారు.శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరి స్తుందని ప్రజాస్వామ్యం కూని అయిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్ ముదిరాజ్, సిరాజ్ కాద్రి, లక్ష్మణ్ యాదవ్, సి జె బెనాహర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్ర రాజు, బాలస్వామి పాల్గొన్నారు.



58, 59 జీవోల ప్రకారంగా పట్టా సర్టిఫికెట్‌లు ఇవ్వండి

నవతెలంగాణ -వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నెంబర్లు 58, 59 ప్రకారంగా పేదలకు పట్టా సర్టిఫికెట్‌లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం.ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు యస్ రాజులు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా కలెక్టరెట్ ఏ.ఓకు వినతిపత్రం అందజేశారు. పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 280, 281 లు, అంజనగిరిలో సర్వే నెంబర్ 6లో, అజ్జకోలులో 372 సర్వే నెంబర్లలో పేదలు గుడిసెలు నిర్మించుకొని నివాస ముంటున్న వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. సంఘం నాయకులు వెంకటేష్, ఎల్లయ్య ,కుర్మయ్య పాల్గొన్నారు..

నవతెలంగాణ
వనపర్తి
2
ఆదివారం 26 మార్చి 2023

న్యాయవాదుల సంఘం అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీ

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్నారని ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం చేపట్టిన నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ సంఘం ఎన్నికలకు సంబంధించి అన్ని పదవులకు ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు పేర్కొన్నారు. కానీ అధ్యక్ష పదవికి మున్నూరు రవీందర్‌రెడ్డి, మోహన్ కుమార్ యాదవ్‌లు పోటీ పడటంతో ఈ నెల 31న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన నూతన కార్యవర్గం ఎన్నిక, ప్రమాన స్వీకారం ఉంటుందని తెలిపారు.

స్వరాజ్య పాలనలో రాష్ట్రం ముందంజ : మంత్రి



నవ తెలంగాణ- వనపర్తి

గ్రామ స్వరాజ్య పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐడిఓసి మీటింగ్ హాల్లో దీనదయల్ ఉపాధ్యాయ పంచాయితీ సతత వికాస్ పూర్ స్ కార్ అవార్డుల ప్రదానోత్సవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అవార్డులలో 1వ స్థానం దక్కించుకున్నదని తెలిపారు. వనపర్తి జిల్లా అని రంగాలలో అభివ ద్ధి సాధించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. గత తొమ్మిది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు చాలా రాష్ట్రాలలో కనీసం టాయిలెట్స్ కూడా లేని పరిస్థితి నెలకొంది అన్నారు. కోవిడ్ సమయంలో జిల్లా యంత్రాంగం పంచాయతీ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. సర్పంచులు కార్యదర్శులు ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోవాలని సూచించారు. కేంద్రం అవార్డులలో తెలంగాణకు 19 అవార్డులు దక్కినవి మనం గర్వ పడాలి మనం ముందు ఉన్నాము జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు అవార్డులు పొందవచ్చు అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా 27 మంది అవార్డులు పొందిన వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన కృషికి ఫలితంగా 27 గ్రామపంచాయతీలో జాతీయస్థాయిలో అవార్డులు రావడం అభినందనలు . ఈ కార్యక్రమంలో పేదరిక నిర్మూలన ఆరోగ్యకరమైన పిల్లల స్నేహపూర్వక మహిళ స్నేహపూర్వక క్లీన్ అండ్ గ్రీన్ సూపర్ పాలన నీటి సమృద్ధి స్వయం సమృ ద్ధి సామాజిక భద్రతా వంటి 9 అంశాలలో ఎంపిక చేసిన గ్రామపంచాయతీలకు ప్రథమా ద్వితీయ తృతీయ బహుమతులను గ్రామ సర్పంచులు గ్రామ కార్యదర్శులకు షీల్డ్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ఆర్డీవో పద్మావతి, జడ్పీ సీఈవో శ్రవణ్ కుమార్, డీపీఓసురేష్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీపీలు,జడ్పీటీసీలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు : మంత్రి

నవతెలంగాణ - వనపర్తి

ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. వనపర్తి తాళ్లచెరువు కట్టపై సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులు, క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పంపిణీ చేశారు. 732 మందికి రూ.7,32,84,912 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. 543 మందికి రూ. కోటి 90 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించారు. అలాగే 239 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు వ్యవసాయ మంత్రి సొంత డబ్బులతో ప్రతి నెలా ఇచ్చే పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. తెలంగాణలో సంక్షేమరాజ్యం కొనసాగుతోందని, పథకాలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయన్నారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మఒడి, ముఖ్యమంత్రి సహాయనిధి సాయం, ఆసరా ఫించన్లు, న్యూట్రిషన్ కిట్ , కంటివెలుగు వంటి పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరంటు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయన్నారు.



తాళ్లచెరువు కట్టపై ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

తెలంగాణ గంగా, జమున, తహజీబ్ వంటి అన్ని కులాలు, అన్ని మతాలకు తెలంగాణలో ప్రాధాన్యత ఉందనిరాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తాళ్లచెరువు కట్టపై ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండగకు రంజాన్ తోఫా, క్రిస్మస్‌కు క్రిస్మస్ కానుక, దసరాకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతున్నదని గుర్తు చేశారు. అందరూ కలిసిమెలిసి ఐకమత్యంతో ప్రగతి సాధించాలన్నది ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి చెప్పారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాల్లో సంసిద్ధంగా ఉండాలి : కలెక్టర్

వనపర్తి : ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆదుకునేలా ప్రతి ఒక్కరూ సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఎన్ డి ఆర్ ఎఫ్ జాతీయ విపత్తుల నివారణ సంస్థ డిస్ట్రిక్ట్ లెవెల్ సీబీఆర్ఎన్ మాక్ ఎక్సర్‌సైజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవేర్నెస్ ప్రదర్శనలో ఎస్పీ, ఏఎస్‌పి, డీఎస్‌పి జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం టీం కమాండర్ దామోదర్ సింగ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ గోపాల్ మీనా ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

స్వర్ణకార సంఘం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

వనపర్తి : వనపర్తి స్వర్ణకార సంఘం ఎలక్షన్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు ముమ్మడి పరమేశ్వర చారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31న ఉదయం 8 గంటల నుండి 3 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడిగా జగత్ పల్లి సురేష్ ఆచారి, కార్యదర్శిగా లింగమూర్తి ఆచారి ,నామినేషన్ దాఖలు చేశారు. నామి నేషన్ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ స్వర్ణకార సంఘం జిల్లా అధ్య క్షులు.పి .బ్రహ్మచారి ,జిల్లా కార్యదర్శి డి . శ్యాంసుందర్ ఆచారి ,వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు ముమ్మడి పరమేశ్వర చారి, టౌన్ అధ్యక్షులు పి వెంకటాచారి,ఎన్నికల కన్వీనర్ డి వేణుచారి,ఎస్. వెంకటాచారి కపిలవాయి శంకరాచారి ,జగత్ పల్లి రమేష్, తెల్లరాళ్లపల్లి నాగరాజు,సత్యమాచారి,అశోకాచారి,డి.రామాచారి.ఎస్ మాధవా చారి పాల్గొన్నారు.

పసిపిల్లలకు పరీక్షలు

వీపనగండ్ల : పోషణ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా ఎనీబియా ముక్తభారత్ సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడి టీచర్లకు మహిళలు కిషోర్ బాలికలకు చిన్నారులకు ఆరోగ్య పరీక్షలను చేయించామని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మీనారాయణమ్మ లక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరసింహారెడ్డి అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ, బాయ్ సువర్ణ, అమల, ఎల్లమ్మ సుధారాణి, సుజాత, అనురాధ, ఉన్నారు.

రైతులకు స్ప్రింక్లర్ పంపిణీ

నవ తెలంగాణ -కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 30 మంది రైతులకు సబ్సిడీ ద్వారా వచ్చిన స్ప్రింక్లర్ పైపులను ఎంపీపీ గుంత మౌనిక, ఉద్యాన శాఖ అధికారి సురేష్ కుమార్ లు రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త గాదం పరమేష్ ,గ్రామ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి , వార్డు మెంబర్ సురేష్ యాదవ్, బాబు ,నరుకుల వెంకటయ్య, బోయ శీను, శ్రీనివాస్ రెడ్డి, నరుకుల రమేష్, సంజీవరెడ్డి, సాగాపురం కృష్ణ, బోయ కురువన్న, బోయ శాంతన్న, బోయ ఆంజనేయులు, సింగనమోని నాగమ్మ, కవిత, నరుకుల పరుశరాములు, మధ్యల బందెన, మద్దెల చెన్నమ్మ, సింగనమోని శీను, గొల్ల చిన్న, వెంకటన్న, నరుకుల బందన్న ,నరుకుల నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ నివాసంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు,మేనేజర్ రవీందర్, మున్సిపల్ రెవెన్యూ అధికారి రమేష్ నాయక్,మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి డాక్టర్ పీజే బాబు,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గిన్నె కొండారెడ్డి,ఉమ్మడి జిల్లాల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మాజీ సీడిసి చైర్మెన్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనుజీ, మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,పద్మ అయ్యన్నమహేశ్వరీ రాములు యాదవ్,చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,ఖాజా మైనోద్దిన్, పాల్గొన్నారు.

నవోదయకు సాయి గణేష్ ఎంపిక..,

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన శ్రీ సాయి గణేష్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపికైనట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలు పేర్కొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . గత నెల 12.02.2023, న నిర్వహించిన తొమ్మిదవ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలకు ఇట్టి కేంద్రంలో శిక్షణ పొందినట్లు వారు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థిని మండల విద్యాధికారి కే భాస్కర్ సింగ్ అభినందించినట్లు లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మీర్జా అన్వర్ బేగ్, మీర్జా అక్తర్ బేగ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..,

ఆత్మకూరు : పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు ఇందిర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ చౌక్ చేరుకుని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు తులసిరాజు ,విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు పరమేష్, బీసీ సెల్ నాయకులు గాండ్ల రఘు, మొబైల్ ఖాజా ,జబ్బార్,బాల గౌడు, ఈర్లదిన్నె శ్రీనివాసులు, దోమ శ్రీనివాసులు, బుచ్చన్న, తిప్పడం పల్లి ప్రహ్లాద్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పోషన్ పక్వాడ..,

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని తొమ్మిదవ అంగన్వాడి కేంద్రం నందు శనివారం సామూహిక సీమంతాలు మరియు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమీషనర్ రమేష్, కౌన్సిలర్ తబాసుంమోసిన్, ఐసిడిఎస్ సిడిపిఓ భారతి, సూపర్వైజర్ శ్రీలత, సబిత, అంగన్వాడీ టీచర్ ఖజియ బేగం అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఏప్రిల్ 25న మహనీయుల జాతర

వీపనగండ్ల : తెలంగాణ దండోరా తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 25న కొల్లాపూర్ లో మహనీయుల జాతర నిర్వహిస్తున్నామని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగ ఒక పేర్కొన్నారు కొల్లాపూర్ నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రవర్ణంలో ఉన్న పేదలు చైతన్యం చేసి మహనీయుల వారి త్యాగాల ఫలాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం లోని ఎస్సీ, ఎన్టీ బీసీ, మైనార్టీ అగ్రవర్ణంలో ఉన్న పేద లందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహనీయుల జాతరను విజయవంతం చేయాలని కోరారు..

28న ఉద్యోగమేళా

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో సుస్థిరా ఇన్ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్ హైదరాబాద్ వారు వనపర్తి లో ఈనెల 28న ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ జానీ పాషా తెలిపారు. ఎస్బిఐ కార్డ్స్ లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ,బ్రాంచ్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేయుటకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, డిప్లమా, ఐటిఐ,(ఆల్ ట్రేడ్స్) వారు అర్హులని 390 ఉద్యోగాల భర్తీకై మంగళవారం నాడు ఉదయం 10:30 నుండి ఉద్యోగమేల నిర్వహించబడుతుందని తెలిపారు. నిరుద్యోగ పురుష అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల లోపు వయసుగల వారు తమ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు బయోడేటా పత్రాలతో పిఎంకెకే సెంటర్ రామా లయం వద్ద శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ వద్ద ఉంటుందన్నారు. అభ్య ర్థులకు వివిధ పోస్టుల వారీగా నెలకు 13 వేల నుండి 18 వేల వరకు జీతం ఇవ్వ బడుతుందన్నారు. మిగతా వివరాల కొరకు ఎంప్లాయిమెంట్ కార్యా లయ సిబ్బందిని ఫోన్ నెంబర్ 9948568830, 99126 05508లను సంప్రదించాలని వారు కోరారు

గుండ్లపొట్లపల్లి గ్రామపంచాయతీకి అవార్డులు

రాజాపూర్ : జాతీయ పంచాయతీ అవార్డులు 2023 భాగంగా శుక్రవారం రాజాపూర్ మండల స్థాయిలో 9 విభాగాలకు గాను 4 భాగాల్లో గుండ్ల పొట్లపల్లి గ్రామ పంచాయతీకి పలు అవార్డులు వచ్చాయని డీసీఎంస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

కొత్తకోట : కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ఆదివారం కొత్తకోటలోని బీపీఆర్ గార్డెన్స్ లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం వన బోజనాల కార్యక్రమానికి కుటుంబ సమేతంగా కలిసి రావాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం చేస్తూ గ్రామస్తులను ఆహ్వానించారు. అదేవిధంగా తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి గాడిల నవీన్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ కూడా వన బోజనాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల గోపాల్ రెడ్డి, శ్రీనుజి, గ్రామ అధ్యక్షుడు సిద్దయ్య, రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ వడ్డే రాములు, ధనుష్, సాయిలు, కుర్మయ్య,ఇబ్రాయిలు,శ్రీను, మురళి, జంగిడి రాజు, బాబు, శ్రీను పాల్గొన్నారు.

ఛత్రపతి విగ్రహ నిర్మాణ పనులకు ఆర్థికసాయం

కొత్తకోట : కొత్తకోట పట్టణ జై భారత్ వాకింగ్ క్లబ్ సభ్యులు ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి 10వేల నూట పదహారు రూపాయలను విగ్రహ కమిటీ అధ్యక్షుడు సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశిధర్ రెడ్డి చేతికి సభ్యులు విరాలన్ని అందజేశారు. కొత్తకోట పట్టణ శివారులోని బై పాస్ దగ్గర నూతనంగా నిర్మితమవుతున్న ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. తమ వంతు సాయం చేసిన జై భారత్ వాకింగ్ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మిషేక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పుల్గర్ చర్ల గ్రామానికి ఎమ్మెల్యే రాక

వీపనగండ్ల : మండల పరిధిలోని పుల్గర్చర్ల గ్రామానికి ఆదివారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతున్నట్లు మండల బి ఆర్ఎస్‌సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హమాలీ కార్మికులకు సన్మానం

కొత్తకోట : కొత్తకోట మండల కేంద్రానికి చెందిన మల్లికార్జున హమాలి కార్మిక సంఘం నూతన కమిటీని శనివారం సిఐటియు ఆధ్వర్యంలో హమాలి కార్మిక సంఘం కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా కురుమన్న, కోశాధికారి నెల్లూరు కురుమన్నలను సిఐటియు వనపర్తి ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ శాలువాతో సన్మానం చేశారు. సిఐటియు నాయకులు పి విజయ్, గొల్ల రాములు, నరసింహ, వెంకటేశు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

చిన్నంబావి : మండల పరిధిలోని శనివారం వివిధ గ్రామాల జిల్లా పరిషత్ హై స్కూల్ లలో కస్తూరిబా పాఠశాల లో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరమణమ్మ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జ ఈదన్న యాదవ్ సింగిల్ విండో చైర్మన్ బి నర్సింహారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు సర్పంచ్ సురేందర్ సింగ్ అయ్యవారిపల్లి సర్పంచ్ రామస్వామి వెల్దర్ సర్పంచ్ మద్దిలేటి ఎంపిటిసి పుష్పావతి స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ



వనపర్తి : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాల కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన కలెక్టర్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పని చేస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన హమాలీలకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి పది లక్షలు నష్టపరిహారం, సహజ మరణానికి 5,00,000 ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అన్ని రకాల హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతనం గుర్తింపు కార్డులు రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డు, సివిల్ సప్లై, బేవరేజెస్, ఎఫ్సిఐ, స్టేట్ వేర్హౌస్ కార్పొరేషన్ హమాలీలకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాముల్లో కాంట్రాక్టు పద్ధతిని ఎత్తివేయాలని, 50 కేజీలకు మించిన బరువులను నిషేధించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.ఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం జిల్లా కార్యదర్శి పులేందర్, సిఐటియు జిల్లా నాయకులు ఎస్.రాములు, నాయకులు ముంత రాములు, నాగోరం రాములు, సత్యన్న, పెంటన్న, నాగన్న, నాగరాజు, శ్రీనివాసులు, మల్లికార్జున్, బీసన్న తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని కొత్తకోట, కానాయపల్లి, కిల్లగనపూర్, సోలిపూర్, రేవల్లి, వనపర్తి టౌన్ బజార్ హమాలీలు, మార్కెట్ హమాలీలు, తోపుడుబండ్ల కార్మికులు, నాగవరం, రాజనగరం, హమాలీలు పెబ్బేరు హమాలీలు, తదితర గ్రామాల మండల హమాలీలు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- వీపనగండ్ల

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి జబ్బర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి రాయితీలు కల్పిస్తూ పేదల సంక్షేమానికి రైతులను కోత విధిస్తుందని అన్నారు వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి మోడీ సర్కార్ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మూడు బస్సు జాతాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిజామాబాదులో ప్రారంభమైన బస్సు జాత ఈనెల 28న వనపర్తి పట్టణంలో రాజిక్ చౌక్ లో 11 గంటలకు చేరుకుంటుందన్నారు. ప్రజలు పార్టీ కార్యకర్తలు మేధావులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి ,నాయకులు మురళి, ఆశన్న ,వెంకటేశ్వర్లు గౌడ్, నవీన్, రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి :సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక నాయకులు శనివారం పోస్టర్ విడుదల చేశారు. జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ రాజు వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్ రాములు, చెన్నయ్య మనీవర్ధన్, చిరంజీవి మొగిలి, గోపన్ పెటా ఉప సర్పంచ్ నరసింహ చారి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోట : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల పట్ల దుర్మార్గమైన కార్మిక వ్యతిరేక చట్టాలను తీసు కొచ్చిందని చట్టాలను వ్యతిరేకిస్తూ పోరాటం చేయాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు





బొబ్బిలి నిక్సన్ కోరారు. సిపిఎం పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను శనివారం కొత్తకోటలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి విజయ్, గొల్ల రాములు, నెల్లూరు కురుమన్న, కదిరి కురుమన్న, గోపాల్, కృష్ణయ్య వెంకటేష్, బాలరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఈనెల 29న హైదరాబాదులో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ,ఇట్టి సంబంధించిన వాల్ పోస్టర్లు మదనాపురం మండలం కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ రాజు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై పార్టీలపై కక్షక సాధింపు చర్యలకు పూనుకుంటూ ,దేశంలో మతోన్మాద విధానాలు అమలు చేస్తున్నదనీ నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో మతోన్మాద దాడులు తీవ్రమయాయాన్ని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వెంకట రాములు, చెన్నయ్య ,మనువర్ధన్ చిరంజీవి మొగిలి, గోపన్ పేట ఉప సర్పంచ్ నరసింహ చారి, పాల్గొన్నారు.

నవతెలంగాణ- పానగల్

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి దేవేందర్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి 29 వరకు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.వనపర్తి జిల్లాలో మార్చి 28వ తేదీ నాడు వనపర్తి పట్టణ కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధాల సంఘాల ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ. కార్మికులకు కనీసం 26,000 వేతనం చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. అలాగే రైతు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమం ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున కార్మికులు, రైతులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సంఘం నాయకులు సంధ్యారాణి, కోశాధికారి విజయలక్ష్మి మాధవి ఆశ యూనియన్ మండల అధ్యక్షురాలు సత్యమ్మ ,పుష్పలత ఆర్పీల సంఘం నాయకులు అంజమ్మ, రేణుక ,మహేశ్వరి, చంద్రకళ, హమాలీ సంఘం నాయకులు బందేన్న ,శ్రీను ,సత్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

వీపనగండ్ల : మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ఆవరణంలో పదవ తరగతి విద్యార్థులకు గణేష్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నంబాయి ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి శనివారం పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉమ్మడి మండలంలోని 334 మంది విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , సిఆర్ పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ఉర్సు ఉత్సవానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు.

ఆత్మకూరు : గోపన్నపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఉర్సు కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం రాత్రి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్ రెడ్డి గారు హాజరై ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్ క్వారీ ఆహ్వాన మేరకు మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జై మధుసూదన్ రెడ్డి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఒకటి శ్రీహరి, అమరచింత నాయకులు అరుణ్, అయుబ్ ఖాన్, ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు పరమేష్ గణేష్, బాలకిస్టాపురం కాంగ్రెస్ నాయకులు చాంద్ పాషా, చిరంజీవి, మొబైల్ కాజా, తదితరులు పాల్గొన్నారు.

తెల్ల రాళ్లపల్లి తండాను ఆర్డబ్ల్యూఎస్ సందర్శన

పాన్‌గల్ : మండల పరిధిలోని తెల్రాళ్లపల్లి తండాలో నెలకొన్న మంచినీటి భగిరీత సమస్యలపై శనివారం తండాలో సందర్శించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మి కుమార్ ఎస్టీ కాలనీలో సందర్శించారు గ్రామాల్లో నెలకొన్న మంచినీటి సమస్యలను ప్రజలు లనుఅడిగి తెలుసుకున్నారు వారం రోజుల్లో మంచినీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు వాటర్ ట్యాంకులు నీటిని విడుదల చేయడానికి జిల్లా అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు గ్రామాల్లో మంచినీటి సమస్యలు పరిష్కారం కోసం జిల్లా ఉన్నంత స్థాయికి దృష్టికితీసుకువెళ్లి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు భీమయ్య మల్లెపు నరసింహ సురేష్ కాశి పెంటయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు C.SRI NIVASULU S/O YERRA KURMANNA, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 26-03-2023 నుండి 28-03-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The plot No.53 in Sy.No.272/1.286/1,286/Aa extent of 133.33 sq.yards situated at Atmakur village and Mandal, Wanaparthy District **bounded by.**
East: plot No. 54
West:30' feets Road
North: plot No. 42 & 43
South:plot No.95

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు Satharla Anjaneyulu S/O Satharla Balaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 26-03-2023 నుండి 31-03-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot,extent 181.50 sq. yards,in Sy no.506,Situated at Mahalingapuram (Dhobipet) vill ag e, Al amkhanguda GP,Shakarpally Mandal,R.R.Dist, **bounded by.**
East: Land of Dammannagari Narsimha Reddy
West: Land of D.Sunandha
North: Land of Dammannagari Raji Reddy
South:9 ft road,& Land of Buchi Reddy

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760



టీడీపీ ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన

- టీడీపీ ఇన్చార్జి మోపతయ్య

నవ తెలంగాణ- అచ్చంపేట

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం ప్రచారానికి అపూర్వ స్పందన వస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. పట్టణంలో టీడీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాలమేరకు గ్రామాలలో తెలుగుదేశం ప్రసారానికి ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఈ నెల 29న తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మోపతయ్య పిలుపునిచ్చారు.

అందరి భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి : ఎంపీపీ



తిమ్మాజీపేట : అధికారులు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిరంతర అభివృద్ధి పంచాయతీ పురస్కార్ లో భాగంగా సర్పంచులకు ఉప సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు అవార్డుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు, శాలువాతో సన్మా నించారు. ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కావా ల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులదే కీలకపాత్ర అని అన్నారు. ఈ అవార్డుల ప్రధానోత్సవంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ లీలావతి, ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీవో బ్రహ్మచారి, ఇన్చార్జి తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డి వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఎంఈఓ శ్రీనివాసులు, పీఆర్ఏఈ రెడ్డప్ప పాల్గొన్నారు.

సౌకర్యాలు, వసతులు ఉన్నచోట పునరావసం కల్పించాలని వినతి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మండలం మార్లపాడు తాండ గ్రామ ప్రజలు ఎస్ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టులో భా గంగా ముంపుబాధితులమని నివాసానికి అనుకూలంగా వసతులు సౌకర్యాలు ఉన్నచోట వాసం కల్పిం చాలని మార్లపాడు తండ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రిజర్వాయర్ ప్రాజెక్టుకు సమీపంలోనే 198 సర్వే నెంబర్‌లో పునరావాసం కల్పించాలని అధికారులు, ప్రయాత్నాలు చేస్తున్నారు. మేము దీన్ని వ్యతిరేకిస్తున్నామని గ్రామస్తులు శనివారం సర్పంచ్ భాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు.. అధికారులు పునరావాసం కల్పిస్తున్న 198 సర్వే నెంబర్‌లో నివాసం ఉండటానికి గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నామన్నారు. వస తులు సౌకర్యాలు లేని చోట పునరావసం కల్పించాలని చూస్తున్నారని, సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నా రన్నారు. ముంపుబాధిత గ్రామ ప్రజల తీర్మానం లేకుండానే అధికారులు ఏకపక్షంగా బాధిత ప్రజలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, పార్లమెంటు సభ్యులు, కలెక్టర్, దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్లపాడుతాండ గ్రామస్తులైన రాజ్‌కుమార్, సాయిరాం, రాజ్య, ఎస్. హరిలాల్, సక్రు తదితరులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభం

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని శనివారం మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ హత్ సే హత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో కోట మైసమ్మ దేవాలయన్ని దర్శించుకొని హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమం ప్రారంభించి గ్రామంలోని వివిధ వార్డులలో తిరు గుతూ వారి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీపతిరావు, సుధాకర్‌గౌడ్, నర్సింగ్‌రావు, రమేష్, అంక్య, చందు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న తైబజార్ వేలం పాట

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే సంతకు ఈ నెల 28న పంచాయతీ కార్యాలయం ఎదుట వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ నాగశేషు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 28న ఉదయం 11 గంటలలోపు తైబజార్ సంతకు 20వేల రూపాయలను, అలాగే మేకల, గొర్రెల సంతకు 20వేల రూపాయలను డిపాజిట్ చేయాలని, అట్టివారికె తై బజార్ వేలం పాటలో పాల్గొని అవకాశం ఉంటుందని వారు తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం

- ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ



తెలకపల్లి : పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. రోజు తీసుకునే భోజనంలో చిరుధాన్యాలు కొర్రలు సామలు అరికె లు వంద్రు కొర్రలు ఊదలు రాగులు జొన్నలు వరిగెలు ఇవి మనం తినే ఆహా రంలో రోజు కొంత తీసుకో వాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఏఎన్ఎం లు అలివేలు, పుష్పలత, అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, అక్బర్, రాధా, రామ చంద్రమ్మ, ఉపాధ్యాయులు ఆనంద్‌కుమార్, పీఈటీ లక్ష్మణ్ మహిళా ఉపా ధ్యాయురాలు, విద్యార్థులు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచులకు సన్మానం

కొల్లాపూర్: మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి దిన్ దయల్ ఉపద్యాయ నిరంతరం అభివృద్ధి పంచాయత్ పురస్కారం అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో సర్పంచులను సన్మానించిన మండల ఎంపీపీ సభావాత్ బోజ్యానాయక్, ఈ సమావేశానికి మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఉత్తమ గ్రామపంచాయతీగా కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి జిల్లా స్థాయి అవార్డు కైవసం. ఈ సందర్భంగా కొల్లాపూర్ ఎంపీపీ సభావాత్ బోజ్యా నాయక్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచులు అహర్నిశలు శ్రమించి తమ పంచాయతీని అభివృద్ధిని చేసేందుకు వివిధ సమస్యలను వడిదుడుకులను ఎదుర్కొని తమ పంచాయతీని అభివృద్ధిని చేసినందుకే ఈ అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం సర్పంచులకు, ఎంపిటిసిలకు పంచాయతీ కార్యదర్శులకు శాలువాతో సత్కరించి, షీల్డ్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, చైర్మన్ ఎంపీవో మనోహర్, ఎంపీడీవో శ్రీనివాసులు, సర్పంచులు దశరథంనాయక్, నిరంజన్‌యాదవ్, భారతి, సింధుజ, లక్ష్మీదేవమ్మ, నాగరాజు, కొమ్మరాజు, ఎంపిటిసి బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి : ఎంపీపీ

తెలకపల్లి : ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాల్లో మండలంలోని వివిధ గ్రామపంచాయతిలో 2021-22 జాతీయ పంచా యతీ అవార్డులకీ ఎంపికయిన గ్రామపంచాయతి సర్పంచ్ లకి మరియు పంచాయతీ కార్యదర్శులకీ ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీడీవో చెన్నమ్మ తాసిల్దార్ తబితా రాణిలు సర్పంచుల,పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు ఎంపీటీసీ సభ్యులకు, తహసీల్దార్ ఎంపీడీవో లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

వంగూరు : మండలంలోని గాజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న 15మంది విద్యార్థులకు గాజర గ్రామ వాసి అయినటువంటి ఆరకంటి మల్లయ్య గణిత ఉపాధ్యాయుడు అంబేద్కర్ ఆలోచన విధానంలో పే బ్యాక్ టు ది సొసైటీ అనే నినాదంతో గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు గురుకుల పరీక్షలకు అవసరమైన పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుందా చెన్నకేశవులు, పాఠశాల చైర్మన్ రాపోతు మహేష్‌గౌడ్, ఉపసర్పంచ్ చింతకుంట్ల సైదులు, ఉపాధ్యాయుడు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ: సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే జైపాల్ యా దవ్ అన్నారు. శనివారం మండల పరి ధిలోని తుమ్మలకుంటతం డాకు చెందిన కృష్ణనాయక్ పేరిట మంజూరైన రూ. 36 వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంసీ అధ్యక్షుడు శ్రీనునాయక్, టీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి దిష్టిబొమ్మ దహనం



వెల్దండలో..



వంగూరులో..

నవ తెలంగాణ- వెల్దండ

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అన్నారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి సంఘటనలను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, సింగిల్ విండోడైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, రషీద్, పుల్లయ్య, గోపాల్‌నాయక్, జోగయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్ యాదవ్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -కొల్లాపూర్:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయ డం పై కొల్లాపూర్ కాంగ్రెస్ నేతలు శనివారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, చింతలపల్లి జగదీశ్వర్‌రావు ఆదేశాలమేరకు కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాము యాదవ్ మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్రతో ప్రజలకు దగ్గరైన రాహుల్‌గాంధీపై కుట్ర పూరితంగా కేసులు నమోదుచేసి ఆయనపై బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కొల్లాపూర్ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బుసిరెడ్డిపల్లి కృష్ణ, కొల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీనుగ పరుశరాముడు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతారావు, కాంగ్రెస్ అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వంగూరు

రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేస్తూ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ఖండిస్తూ డీసీసీ అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పిలుపు మేరకు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబెద్కర్ విగ్రహం ఎదుట కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గువ్వ శివశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, తిరుమలగిరి సర్పంచ్ కడారి మల్లయ్య, జనార్దన్,వంగూరు టౌన్ ఉపాధ్యక్షుడు వార్డుమెంబర్ రఫీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కయ్యూమ్ ఖాన్, పాండు, మల్లేశ్, మొగులయ్య, నాగరాజు, శివాజీ మక్తాల, ఉపేందర్, లింగస్వామి, మహేష్, ప్రభాకర్ రెడ్డి, గణేష్, బాలయ్య, శ్రీశైలం, కృష్ణ, శంకర్, గౌస్, కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- టీయుడబ్ల్యూ జే-హెచ్143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్

నవతెలంగాణ- కందనూలు

జర్నలిస్టులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీయు డబ్ల్యూ జే-హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హిమాలయ కన్వెన్షన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-హెచ్ 143 పూర్తిస్థాయి కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ఆదేశాలమేరకు శనివారం ప్రక టించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యూనియన్ అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంతోపాటు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలను జర్నలిస్టుల సంక్షేమంకోసం తెలంగాణలో మీడియా అకాడమీ చైర్మన్‌గా, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా అల్లంనారాయణ చేసిన కృషి అభినందనీయమన్నారు. యూనియన్ కట్టుబాట్లకులోబడి రాష్ట్ర నాయకత్వం చూపించే మార్గంలో ముందుకు సాగుతూ జర్నలిస్టులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా నూతన నాయకత్వం జిల్లాలో పనిచేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్లస్థలాలు, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను ప్రభుత్వ ప్రకారం అందించే విధంగా ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే మన యూనియన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్‌లలో ఇళ్ల స్థలాల కేటాంపు అంశం కొలిక్కి వచ్చిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన



టి యుడబ్ల్యూజే-హెచ్143, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ (తెంజు) జిల్లా కార్యవర్గాలకు అబ్దుల్లా ఖాన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ నాయకులు జెమిని సురేష్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖరాచారి, టీయూడబ్ల్యూజే-హెచ్143 జిల్లా నూతన అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, తెంజు జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్‌లతోపాటు సీనియర్ జర్నలిస్ట్ సాయిలు సాగర్ పాల్గొన్నారు.

అమ్మ పాద పూజను విజయవంతం చేయాలి..

వెల్దండ: ఈ నెల 26 మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మపాద పూజను విజయవంతం చేయాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంక టేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు మండల కేం ద్రంలో మూడువేల మంది తల్లులతో అమ్మ పాదపూజ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీశైలంగౌడ్ నాయకులు చిత్తరంజన్‌దాస్, పూరి రమేష్ పాల్గొన్నారు.

జహంగీర్‌కు ఉగాది పురస్కారం

బిజినపల్లి : మండలంలోని పాలెంలోని శ్రీ వెంకటేశ్వర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యొక్క వజ్రోత్సవాల సందర్భంగా "తెలుగు భాషా చైతన్య సమితి"వారు నాగర్‌కర్నూల్‌కు చెందిన ప్రముఖ కవి, పరిశోధకులు ఎండీ జహంగీర్‌కు ఉగాది పురస్కారాన్ని ఆదివారం ప్రదానం చేయనున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిద్ధారెడ్డి అతిథులుగా పాల్గొననున్నారు.

చిరుధాన్యాల పంటలు రైతులకు లాభసాటి: ఎంపీపీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి.

రైతులు చిరుధాన్యాలు పంటలను పండించడానికి ముందుకు రావాలని, చిరుధాన్యాలు పండించడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చునని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని మరికల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ మినుములను శనివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల పంటలైన మినుములు, పెసర్లు, కంది మొదలగు పంటలను పండించడానికి ముందుకు రావాలని, వాటిని పండించడం వల్ల తక్కువ వ్యయం తో ఎక్కువ లాభాలు పొందవచ్చునని అందుకే రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాలను రైతులకు పంపిణీ చేస్తుందని ఇట్టి సదా అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్న చర్ల ఎంపిటిసి రవికుమార్, అగ్రికల్చర్ ఏ ఈ ఓ రాధా, వార్డు సభ్యులు కొల్లే ఈశ్వర్, కాకం బాలమ్మ, సాజిదా బేగం, పుట్ట వెంకటయ్య కో ఆప్షన్ నెంబర్ హబీబ్, నరేంద్ర చారి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ -వంగూరు

కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో 14మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి ఎంతో అండ అని అన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజలు విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమమ్మ, వైస్ ఎంపీపీ సంధ్యారాణి, సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, సర్పంచ్ అక్కి లావణ్య, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గణేష్‌రావు, మార్కెట్ వైస్‌చైర్మన్ మందరాజేందర్‌రెడ్డి, లాలుయాదవ్, ఎల్లాగౌడ్, నరసింహారెడ్డి, తాసిల్దార్ రాజునాయక్, ఎంపీడీవో భాస్కర్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

మరికల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాల ని టీపీఎస్ఎఫ్ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోస్గి హరికృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 12 ఏప్రిల్ 2023 నాటికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్‌కాలం ముగియనుందన్నారు. అలాగే ఏప్రిల్ 12 నాటికి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తవుందని, గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుంటూ రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ -కల్వకుర్తి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే సిపిఎం జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు అంజనేయులు కోరారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం జనచైతన్య యాత్రలను చేపట్టిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు బాల్ రెడ్డి, బాలయ్య, యాదయ్య, మల్లేష్, కృష్ణ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: మండలం కేంద్రంలో రాజు బంగ్లా దగ్గర జన చైతన్య బస్సు యాత్ర పోస్టర్లను శనివారం సిపిఎం మండల కార్యదర్శి బి శివ వర్మ కార్మికులు కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ.. మోడీ అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మంది నీ పేదలుగా చేశారని దేశమంటే అంబానీ ఆదానీల సొత్తుగా మార్చేశారన్నారు. నూనె, గ్యాస్ పెట్రోల్, డీజిల్‌తో సహా అన్ని సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారని అన్నారు. ప్రతి వస్తువు మీద ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జీఎస్టీ



విధించారని, దీంతో ధరలు పెరిగాయన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్త చట్టాలను తీసుకొచ్చి హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు తరలిరావాలని వారి కోరారు. అలాగే 29న రోజు హైదరాబాదు నడిబొడ్డున భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. సీపీఎం సభ్యులు సానుభూతిపరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎండీ సలీం, రామకృష్ణ, మల్లేష్, మండల కార్యదర్శి బత్తిని రాజు, బసవలింగం, బాలకృష్ణ, సత్తిరెడ్డి, బాలయ్య శివశంకర్, రాజేష్, కురుమయ్యతదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..



నవతెలంగాణ - తెలకపల్లి

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ ఫలాల ఏర్పాటు సాధ్యమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలో 40మంది యువకులు స్థానిక సర్పంచ్ సి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డితోపాటు గ్రామ వార్డుసభ్యులు, కృష్ణయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో పోషణ పక్షోత్సవం..



నవ తెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు కల్పన, సావిత్రి మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, వాటిని మొలకలు కట్టి తినడం ద్వారా రక్తహీనత తగ్గడం తదితర విషయాలపై విద్యార్థినులకు అవగాహన నిర్వహించారు. తమ ఇండ్లలో తయారుచేసిన వంటకాలతో పాఠశాలలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. వివిధ రకాల వంటకాలు, లభించే విటమిటన్‌లు, శరీర ఆరోగ్యానికి దోహద పడతాయో వాటిని ఫుడ్ ఫెస్టివల్లో ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినుల చే ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా లింబ్యతాండ అంగన్‌వాడీ కేంద్రంలోని శనివారం అంగన్‌వాడీ టీచర్ పద్మ విద్యార్థులకు పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారంతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు లీలావతి, రంగమ్మ, ఎమ్మల్య, మంజుల, పద్మ, సారిక, నర్మద, వెంకటమ్మ పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు శ్రీమతి, జ్యోతిలు మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, వాటిని మొలకలు కట్టి తినడం ద్వారా రక్తహీనత తగ్గడం తదితర విషయాలపై వి ద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు లలిత, అన్వరి, ప్రసన్న ,అమరావతి , ఉమా, ఏ ఎన్ ఎం జహంగీర్ బీ , అంగని వాడి టీచర్లు మసమ్మ , మెర్లిన్, శివలిల , మల్లమ్మ , అలివేలు, స్వప్న, ఆశ కార్యకర్తలు యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో..

ఘనంగా సుంకిరెడ్డి జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- వెల్దండ

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రం లోని కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డికి మండల ఘన స్వాగతం పలికారు. తరం ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో రాఘవేందర్ రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి గజమాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలు అందిస్తాం : సివిల్ జడ్జీ

కందనూలు: జిల్లా కేంద్రంలోని జైలును శనివారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీల కోసం జైలులో కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వంటశాలను సందర్శించి ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని గురించి, వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఖైదీల కోసం 'జైలు న్యాయ విజ్ఞాన సదస్సు' కార్యక్రామన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు ఉన్న హక్కుల గురించి మాట్లాడారు. ఫ్రీ లీగల్ ఎయిడ్, ఫోక్సో యాక్టు, లీగల్ సర్వీసెస్ యాక్టుల గురించి తెలుపుతూ 'ప్లీ బార్గనింగ్' గురించి ఖైదీలకు వివరించారు. బెయిల్ పిటిషన్‌కోసం న్యాయవాదులను నియమించుకోలేని స్తోమత లేని ఇద్దరు ఖైదీలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా బెయిల్ పిటిషన్ దాఖలు చేసేందుకు న్యాయవాదిని ఆమె నియమించారు. ఆమెతోపాటు కొల్లాపూర్ జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వెంకట సుహాస్, చీఫ్ లీగల్ హెడ్ కౌన్సిల్ ఎం మురళీధర్ రావు, డిప్యూటీ లీగల్ ఎడిట్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి ఉన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌పై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండలంలోని గోరిట గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కమ్యూనిటీ పోలీసింగ్ పై పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం స్థానిక ఎస్సై శంషోద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని పోలీస్ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు మహిళల రక్షణ పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లయితే 100 లేదా 1098 కు తెలపాలన్నారు. తెలియని వ్యక్తులు లింకులను పంపిస్తారు ఆ లింకులను ఓపెన్ చేయొద్దు అన్నారు. మీ ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్ప కూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబు ల్ ఖాదర్ మైనోద్దీన్ కానిస్టేబుల్ బలస్వామి శరత్ గౌడ్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి

కోడేరు: ఈ నెల 28న జిల్లాలో జరిగే సిపిఎం ప్రజా చైతన్య బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని శుక్రవారం సిపిఎం మండల కార్యదర్శి పి నరసింహ ప్రజా చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించే యాత్రకు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ నరసింహ, డి శివయ్య, డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- అలంపూర్

సీపీఎం అధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహిం చనున్న జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయా లని సీపీ ఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్, మండల కార్యదర్శి బి.నరసింహ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ప్రజల మధ్య మతాల పేరుతో, కులం పేరుతో విడగొట్టి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందనీ విమర్శించారు. వీటిపై ప్రజల చైతన్య పరిచేందుకే సీపీఎం జనచైతన్య యాత్ర చేపట్టిందని, ఈ నెల 27న గద్వాలలో జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సృజనాత్మకత పెంపొందేలా ప్రదర్శనలు..

- పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ -ఇటిక్యాల



మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం ఓపెన్ హౌస్, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి విద్యార్థుల ప్రద ర్శనలను తిలకించి మాట్లాడారు.. 2022-2023 విద్యా సంవత్సరంలో ఆయా తర గతుల విద్యార్థులు తమ సబ్జెక్టుల్లో నేర్చుకున్న విషయాలను ప్రయోగపూర్వకంగా ఈ కార్యక్రమంలో వివరించడం అభినందనీయమన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, సంధ్య, నందిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ఊట్కూర్: గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నపొర్లలో ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్ నిర్మాణంకోసం రూ. 5 లక్షలు మంజూరు చేశారు. సీసీ రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం 9,10 వార్డులో పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అలాగే మనఊరు -మనబడికింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి, పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని దేశం ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవిప్రసాద్‌రెడ్డి, ఉపసర్పంచ్‌తోపాటు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎస్ఎం షకీల్, ఈర్షత్, జీప్‌సలీం, శ్రీనివాస్‌రెడ్డి, శంకరప్ప, చిన్న వెంకటి, తాండూర్ బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెలో సీసీ రోడ్ల నిర్మాణాలు

మరికల్ : మండల పరిధిలోని రాకొండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం సర్పంచ్ రాజు భూమి చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో మంజూరైన రూ. 5 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎస్ఆర్ఎస్ నిధుల కింద ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మా ణానికి జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారం భించారు. సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వైన్స్ నరహరి, వెంకట్ రాములు, అంజి యాదవ్, సర్పంచ్ కె గోవర్ధన్, ఎంపీటీసీ సీమ గోపాల్, వైస్ ఎంపీపీ రవికుమార్, రామస్వామి, ఎల్ రాములు, జగదీష్, కొండారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పుస్తకాల పంపిణీ

మరికల్: మండలంలోని 26పాఠశాల ఉండగా ఎనిమిది పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను ఎంపిక చేసినట్లు మండల నోడల్ అధికారి రామలింగం తెలిపారు. శనివారం పాఠశాలలకు మండల నోడల్ అధికారి రామలింగం చేతుల మీదుగా గ్రంథాలయ పుస్తకాలు, పోస్టర్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పుస్తకాల ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి, విషయ పరిజ్ఞానం పెరుగుతాయని, అదేవిధంగా విద్యార్థులు మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో అన్ని పోటీ విభాగాల్లో రాణించాలని తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సదన్ రావు, రాజ గోవర్ధన్ రెడ్డి, పద్మలత మనోరంజని, ఎంఐఎస్ ప్రవీణ్ కుమార్, సీఆర్ పీలు శివకుమార్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఊట్కూర్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లిలో అంగన్వాడీసెంటర్‌లో ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, వాటిని మొలకలు కట్టి తినడం ద్వారా రక్తహీనత తగ్గడం తదితర విష యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ శాంతమ్మ, ఉపసర్పంచ్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ ఇంద్ర, పంచాయత్ కార్యదర్శి పాల్గొన్నారు.

మక్తల్ : మండలంలోని వినయ్‌కుంట అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ సుజాత మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, వాటిని మొలకలు కట్టి తినడం ద్వారా రక్తహీనత తగ్గడం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే తిరుమలాపూర్‌లో ప్రీ స్కూల్ మేళ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ నాగమ్మ, గుర్లపల్లి చంద్రకళ ఏఎన్ఎం సుజాత, ఆశావర్కర్స్ గోవిందమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.

నేటి సమాజంలో బాలికలకు ఆత్మరక్షణ అవసరం

ధరూర్ : నేటి సమాజంలో బాలికలపై జరిగే దాడుల నుంచి తమకు తాను రక్షించుకోవడానికి కుంగ్ ఫూ నేర్చుకోవాలని, ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా బాలికలకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాలని ఎమ్మెల్యే సతీమణి, బూరెడ్డిపల్లి సర్పంచ్ బండ్లజ్యోతి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని చింతలపేట లోని, ఇండోర్ స్టేడియంలో కుంగ్ ఫూ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వీయ రక్షణ, ఆత్మ రక్షణ కోసం కుంగ్ ఫూ నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, సర్పంచ్ మహబూబ్, ఇండోర్ స్టేడియం ఇంచార్జ్ జితేందర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సంగీత, నవీన్‌రెడ్డి, జగదీష్, కృష్ణ వీరేష్ చిన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిపాయసం పంపిణీ

పెంట్లవెల్లి : మండలంలోని వివిధ పాఠశాలలకు సద్గురు శ్రీ మధుసూదన్ సాయి సహకారంతో ప్రాథమిక పాఠశాల గోపులాపురం ప్రాథమిక పాఠశాల జాలబావి తండా ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం పెంట్లవెల్లి ప్రాథమిక పాఠశాల మాదసామినగర్ విద్యార్థులకు మండల నోడల్ ఆఫీసర్ వి బలరామ కృష్ణారావు రాగి పాయసం పౌడర్ ను అందజేశారు. జిల్లా ఇన్చార్జి జంగారెడ్డి , అర్జున్ గౌడ్ ఉపాధ్యాయులు సి వి రావు, సిఆర్పి రాజేందర్ గౌడ్, రామకృష్ణ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వంగూరు: హెన్నమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ హరికాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో శనివారం మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని ప్రారంభించారు. డాక్టర్లు శ్రీనివాసులు రవికుమార్ బీపీ షుగర్ మరిన్ని టెస్ట్ లో నిర్వహించి సుమారుగా 250 మందికి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ అక్కి లావణ్య, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీదు, ఎంపీపీ బీమమ్మ, వైస్ ఎంపీపీ సంధ్య తదితరులు ఉన్నారు.

సాగునీరందక ఎండిన పంట పొలాలు

ధరూర్ : మండలంలోని అనంతపురం గ్రామంలో వ్యవసాయ పొలానికి సాగనీరు అందక పంటలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర లో భాగంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. బీరెల్లి లో ప్రారంభమైన పాదయాత్ర బస్వాపురం నుండి అనంతపురం గ్రామం మీదుగా సాగి, మధ్యాహ్న విరామం తదనంతరం పూడూరు గ్రామానికి చేరుకుంది. అనంతపురం గ్రామంలోని మైబెల్లి అనే ఓ రైతు దాదాపు 5 ఎకరాలకు 2 లక్షల 50 వేలకు పైగా పెట్టుబడి పెట్టి సాగునీరు అందక వరి పంట మొత్తం ఎండిపోయిన పరిస్థితి ఉందని రైతు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సంధ్బంగాగొంగల్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. నెట్టెంపాడు ప్రాజెక్టు కింద 2లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తామన్న పాలకులు మరి ఇప్పుడు ఏం చేస్తున్నారు. దీనికి సమాధానం చెప్పాలని గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఈ విషయాన్ని గమనించి అధికారులు వెంటనే సాగనీరు అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్,లవన్న, కవి అవని శ్రీ,విష్ణు ప్రేమ్ రాజ్,వామన్ పల్లి రంగస్వామి,నాగేష్ యాదవ్,నెట్టెంపాడు గోవిందు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు 'పది' ప్రశ్నపత్రాల తరలింపు పూర్తి

కందనూలు: నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి జిల్లాలోని 18 పోలీస్ స్టేషన్ లకు పదోతరగతి ప్రశ్నపత్రాలను శనివారం పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 'పది' పరీక్షలకు సంబంధించిన శుక్రవారం ఎస్పీ కార్యాలయానికి ప్రశ్న పత్రాలు చేరుకోగా ఎస్పీ కార్యాలయ స్ట్రాంగ్ రూం నుంచి శనివారం డీఈవో గోవిందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు నేతృత్వంలో పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో 6 రూట్లలో జిల్లాలోని 61 పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను 18 పోలీస్ స్టేషన్లకు తరలించి పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూముల్లో పదో తరగతి పరీక్షల కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ భద్రపరచను న్నట్లు డీఈవో వెల్లడించారు. ఆయా సబ్జెక్టుల పరీక్షల రోజు ఆయా సబ్జెక్టుల ప్రశ్నాపత్రాలను మాత్రమే ఉదయం 8:30 గంటలకు పో లీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు , డిపార్మెంటల్ అధికా రులు పోలీసు బందోబస్తు మధ్య పరీక్షా కేంద్రాలకు పేపర్లను తరలించనున్నట్లు ఆయన తెలిపారు.

బావాజీ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



ఏప్రిల్ 5 నుంచి 8వ వరకు జరగనున్న బావాజీ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, గిరిజనుల ఆధ్యాత్మిక గురువు లోకమాసందు బావాజీ ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి మద్దూర్ మండల తిమ్మారెడ్డిపల్లి బాలాజీ జాతర ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరకు దేశ నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలోనే అతిపెద్ద జాతరగా నిర్వహించడం జరుగుతుందని గిరిజనులకు కొలువైన దైవం బావాజీ అని అన్నారు. ఏప్రిల్ 5 నుంచి 8 వరకు జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నీటిపారుదలశాఖ వారు జాతరలో నీటిసరఫరా ట్యాంకు ల ద్వారా చేయడం జరుగుతుందని, తాగడానికి మిషన్‌భగీరథ తాగునీటిని అం దించడం జరుగుతుందని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేశామ న్నారు. పంచాయతీరాజ్ శాఖ వారు రోడ్డు పనులను పర్యవేక్షించడం జరిగిందని గుంతలు పూడ్చివేయడం సరిచేయడం జరుగుతుందని తెలిపారు. రథోత్సవం జరిగే చోట రోడ్డును మరమ్మత్తు చేస్తామన్నారు. విద్యుత్ శాఖ అధికారులు జాతర జరిగే తేదీలలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ వారు ఆలయానికి దూరంలోనే పార్కింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రథోత్సవ సమయంలో రోప్ వాటిని నియమించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతరలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే వారికి బస్సు సౌకర్యాలను అందుబాటులో ఉంచామని పాలమూరు నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక మొబైల్, టాయిలెట్లను ఏర్పాటు చేసినట్లు అధికారులకు తెలిపారు. అనంతరం జాతర గోడ పత్రికను విడుదల చేశారు. గ్రామీణాభివృద్ధి అధికారి గోపాల్, ఆర్డీవో రామచంద్ర నాయక్, జిల్లా గ్రామీణాధికారులు మురళి, ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ పాల్గొన్నారు.

సీపీఎం జనచైతన్య బస్సు యాత్ర గోడపత్రిక విడుదల



నారాయణపేట టౌన్: సిపిఎం పార్టీ జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి గోపాల్ మరియు పార్టీ నాయకులు గోడపత్రికను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ నిజామాబాద్ నుండి ప్రారంభమైన సిపిఎం పార్టీ బస్సుయాత్ర 27న మహబూబ్‌నగర్ నుండి కోటకొండ, దామరగిద్ద మీదుగా నారాయణపేటకు చేరుకుంటుందని అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మతోన్మాద ఆర్థిక విధానాలను నిరసిస్తూ తెలంగాణలో జరుగుతున్న జన చైతన్య బస్సు యాత్రను నారాయణపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంజిలయ్య, శివకుమార్, జోషి, ప్రకాష్, వెంకటప్ప ,హనుమంతు, మల్లేష్ ,శ్రీనివాస్ ,భీమ్సేన్ పాల్గొన్నారు.

ప్రసాదు స్కీం వేగవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-అలంపూర్



జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల పరిధిలో ప్రసాద్ స్కీం కింద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రసాద్ స్కీం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఆమె ముందుగా నవబ్రహ్మ ఆలయాల దగ్గర ప్రసాద్ స్కీం కింద చేపట్టాల్సిన ప్రహరీ గోడ నిర్మాణానికి ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ స్థలం దగ్గర నుండి సమీపంలోని గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆమె పరిశీలించారు. నవబ్రహ్మలయాల పార్కింగ్ స్థలంలో భక్తులు సేద తీరేందుకు పబ్లిక్ ఎమినిటి నిర్మాణం చేసేందుకు అనుమతి ఇప్పించాలంటూ ఆలయ కార్యనిర్వహణాధికారి పురంధర్ కుమార్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై కలెక్టర్ సంబంధిత ఆర్కియాలజికల్ అసిస్టెంట్ సూపరిడెంటెంటెడ్ రోహిణి తో మాట్లాడుతూ దేవస్థానం వారు సంబంధిత పురాతత్వ శాఖ వారికి లేఖ రాసి డైరెక్టర్ జనరల్‌తో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందంటూ సమాధానం ఇచ్చారు. అనంతరం పార్కింగ్ టైల్స్ ఐమాక్స్ లైట్స్ ఏర్పాటుకు వస్తున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పర్యాటక ప్రదర్శనశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ విగ్రహాలను తిలకించారు. అన్నదాన సత్రంకు స్థల పరిశీలన, అప్రోచ్ రోడ్డుకు సంబంధించి ఆక్రమణకు గురైన నివాస స్థలాన్ని పరిశీలించారు. 20 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ప్రసాద్ స్కీం మూడం తస్తుల భవనాన్ని ఆమె పరిశీలించారు. జరుగుతున్న నిర్మాణపనుల పురోగతి వివరాలను ఆమె పరిశీలించారు. ఆయా వివరాలను సంబంధిత పర్యా టకశాఖ డిఈ ధనరాజ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశాన్ని హేమలపురం సదన్‌లో దేవాదాయ శాఖ, మునిసిపల్, కేంద్ర పురాతత్వ శాఖ, పర్యాటక శాఖ, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల వారీగా నెలకొన్న ఇబ్బందులు సమస్యలు పరిష్కార మార్గాలపై గంటపాటు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ కార్యక్రమంలో పురంధర్ కుమార్, చైర్మన్ బి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఈఈ విజయ్ కుమార్ రెడ్డి, పర్యాటకశాఖ డిఈ ధనరాజ్, కేంద్ర పురాతత్వ శాఖ రాష్ట్ర అసిస్టెంట్ సూపర్డెంట్ రోహిణి, ఏఈ శరవణన్, మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, ఇన్చార్జి తహసిల్దార్ సుభాష్ నాయుడు ఉన్నారు.

కమిషనర్ కు వినతిపత్రం అందజేత

నవ తెలంగాణ -అచ్చంపేట

పట్టణములోని తొమ్మిదవ వార్డు లో పార్క్ కోసం కేటాయించిన కోటి రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని వెలమ కుల సంఘానికి ఇచ్చేందుకు కుట్ర జరుగుతుంది. పార్కు కోసం కేటాయించిన ఖాళీ స్థలాన్ని కుల సంఘానికి ఇవ్వద్దంటూ శ్రీ నగరం కాలనీవాసుల శనివారం మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్ కు వినతి పత్రం ఇచ్చారు. సర్వే నెంబరు 288,289లో కాలనీ వాసులకు పార్కు నిర్మాణం కోసం గతంలో ప్లాట్లు చేసిన వెంచర్ వారు గ్రామ పంచాయతీకి 10 శాతం స్థలాన్ని కేటాయించారు. ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే వినియోగించవలసి ఉంటుంది. నివాసం నివాస గృహాలు మధ్యన కుల సంఘానికి స్థలం కేటాయించడం వల్ల వాళ్లు ఫంక్షన్ హాల్ , కుల సంఘం సమావేశాలు నిర్వహించుకోవడానికి వినియోగించుకుంటారు. దీంతో కాలనీ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయి. కాలనీలో పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలకు ఉదయం సాయంత్రం వాకింగ్ చేయడానికి ఆహ్లాదకరమైన వాతావరణ కోసం పార్కు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ కు ఫిర్యా దు చేసిన వారిలో తిరుపతి రెడ్డి, లక్ష్మారెడ్డి, కాశన్న, వెంకట్రాం, మాధవరావు, శంకర్, సత్యనారాయణ, శ్రీధర్ , మద్దిలేటి, పాషా, ఆంజనేయులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెనచెర గ్రామానికి చెందిన బొల్లె చందు అనే వ్యక్తి గత 15 రోజుల కిందట అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెన్న చర్ల గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆపద వేళలో నేనున్నానని భరోసా కల్పించి మృతుడు బుల్లె చందు సతీమణిఅనిత రూ. 10 వేలు ఆర్థిక సహాయం శనివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అందజేశారు. ఎంపీటీసీ రవికుమార్ , మోహన్ , నాగరాజు , చిన్న సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణంలో నిరుపేదలకు డబల్ బెడ్రూంలు మంజూరుకై దరఖాస్తు చేసుకొనుటకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రజల కోరిక మేరకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ సూచన మేరకు కలెక్టర్ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనే యులు మాట్లాడుతూ.. ఇంతకుముందు గద్వాల పట్టణంలోని ఉన్నటువంటి ప్రజలు డబల్ బెడ్రూంలు మంజూరుకై అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని వారు మండల తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రకటించినప్పటికీ అప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున సంబధిత అధికారులు దరఖాస్తులు తీసుకోలేదని అందుకు ప్రజల కోరిక మేరకు దరఖాస్తులు మళ్లీ స్వీకరించాలని రెండు రోజులు గడువు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి శ్రీనివాసులు,త్యాగరాజు, గుర్రం నరసింహులు, కబీర్దాస్ అనిత, రజక జయశ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కబీర్ దాస్ నర్సింలు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ ,పులిపాటి వెంకటేష్, సురేష్, రామచంద్రుడు ఉన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

నవతెలంగాణ -గట్టు

మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో శ్రీ తిక్క తాత స్వామి జాతర సందర్భంగా గ్రామ పెద్దలులో బండలాగుడు పోటీలను నిర్వహించా రు. ఈ బండలాగుడు పోటీలకు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బాసూ హనుమంత నాయుడు పాల్గొని పోటీలను ప్రారంభించారు. అంతేకాకుండా రెండో బహుమతి దాత 30016 రూపాయలు దేవాలయ కమిటీ వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మతిమ్మప్ప, ఎంపిటిసి బోజ్జయ్య నాయుడు, కో -ఆప్షన్ మెంబర్ ఇమామ్ సాబ్, వెంకటన్నగౌడ్, సుధాకర్‌గౌడ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నోనిపల్లి రిజార్వాయర్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ- ధరూర్



చిన్నోనిపల్లి రిజార్వాయర్‌ను రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక టీఎన్జీవో భవనంలో నాగర్దొడ్డి వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా రిజర్వాయర్ చేపట్టి రిజర్వాయర్ నిర్మాణంకోసం నిర్బంధ చర్యలకు పాల్పడటం అన్యాయమన్నారు. ఇది మొత్తం రైతాంగంపై జరుగుతున్న దాడి అని ముక్త కంఠంతో ప్రజలందరూ నియంతృత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో చిన్నోనిపల్లి రిజర్వాయర్ రద్దుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో రైతు సంఘాల ప్రతినిధులు వీవీ నర్సింహ జి. గోపాల్, గోపాల్‌రావు, బహుజన రాజ్య సమితి వినోద్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శులు వెంకటస్వామి, బి.ఆంజనేయులు, జన సమితి ఆలూరు ప్రకాష్‌గౌడ్ టిజి.రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా రిజర్వాయర్ చేపట్టి రిజర్వాయర్ నిర్మాణం కోసం నిర్బంధ చర్యలకు పాల్పడటం అన్యాయమన్నారు. ఇది మొత్తం రైతాంగంపై జరుగుతున్న దాడి అని ముక్త కంఠంతో ప్రజలందరూ నియంతృత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘాల ప్రతినిధులు వీవీ నర్సింహ, జి. గోపాల్, గోపాల్‌రావు, రామిరెడ్డి, బహుజన రాజ్యసమితి వినోద్‌కుమార్, వాల్మీకి దళిత ఐక్య వేదిక మోహన్, తెలంగాణ వైఎస్సార్ అతికురారెహమాన్, సీపీఎం సీపీఐ జిల్లా కార్యదర్శులు వెంకటస్వామి, బి.ఆంజనేయులు, మున్నబాష తెలంగాణ జనసమితి ఆలూరు ప్రకాష్‌గౌడ్, కేశవరావు, వెంకటొరెడ్డి, కాంగ్రెస్ బాబర్ ముదిరాజ్, టిజి.రాజు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే అబ్రహం

ఉండవల్లి: దేశ రాజకీయాలకు ప్రత్యమ్నాయంగా పార్టీగా భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజలు మొగ్గుచూపుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ సరిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ.. దేశమంతటా తెలంగాణ ప్రభుత్వం వైపు చూస్తుందని రాష్ట్రంలోనే ప్రజా సంక్షేమ పథకాలపై దేశంలోనే అందరూ ఆకర్షితులవుతున్నట్టు వారు తెలిపారు. బీఆర్ఎస్ కోసమే మనమందరం పనిచేయాలని వారు కోరారు. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు, ఓపిక సహనంతో పనిచేయాలని పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. జెడ్పీచైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికోసం సీఎం కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ యువజన నాయకులు అజయ్, అన్న సేవాదళం, స్థానిక ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

పంచాయతీ పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవం

బల్మూరు: మండల స్థాయి దీన్ దయాల్ ఉపాధ్యాయ నిరంతర అభివృద్ధి పంచా యతీ పురస్కార్ 2021- 2022 అవార్డుల ప్రదాన ఉత్సవం శనివారం మం డల పరిషత్ కార్యాల యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఉత్తమ సర్పంచులు, ఉత్తమ కార్యదర్శిలకు సన్మానం, అవా ర్డులను ప్రదాన చేశారు. మండ లంలోని నర్సాయిపల్లి పంచాయతీ ఉత్తమ జా తీయ పంచాయతీగా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ దేశ్యానాయక్, కార్యద ర్శులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిస్టియ నాయక్, ఎంపీడీవోదేవన్న, వైస్ ఎంపీపీ నారాయణ, ఆయా గ్రామాల సర్పం చులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

తిమ్మాజీపేట: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా ఉంటుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని బావాజీ పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల పార్వతమ్మ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యంకోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్షా ఎల్ఓసీని ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ తదితరులు ఉన్నారు.

ఐనాపూర్‌కి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు

కృష్ణ: గ్రామపంచాయతీలో చేపడుతున్న పనులు సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఉత్తమ పురస్కారాలను ప్రకటించింది. మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు దక్కింది. శుక్రవారం ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలను సర్పంచ్ సావిత్రమ్మ రమేష్, కార్యదర్శి నరసింహులు ప్రశంస పత్రాలను అందుకున్నారు. మండలంలోని 11 గ్రామపంచాయతీలకు ఆయా విభాగాల్లో పురస్కారాలు లభించాయని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. పురస్కారాలు అందుకున్న సర్పంచులకు, కార్యదర్శులకు శాలువా పూలమాలతో ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఎంపిక చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయాగ్రామాల సర్పంచ్లు కార్యదర్శులు, ఎంపీఓ విజయలక్ష్మి, ఎంపిటిసిలు ఉన్నారు.

అనర్హత వేటు అప్రజాస్వామికం

కందనూలు: రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామికమని దేశంలో మోడీ కక్షపూరిత పాలన కొనసాగుతుందని డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలతో కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ విష ప్రయోగాన్ని చిమ్ముతూ, భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీకి దేశంలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజాదరణ వచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి, పిసిసి సభ్యులు బాలాగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థంరవి, తిమ్మాజీపేట పాండు, మండల అధ్యక్షుడు కోటయ్య, తాడూర్ మండల ఐతొల్ లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, కౌన్సిలర్స్ ఎండీ నిజాముద్దీన్, తీగలు సురేంద్ర పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామికమని దేశంలో మోడీ కక్షపూరిత పాలన కొనసాగుతుందని జిల్లా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు దానం బాలరాజు విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదాని అక్రమాలు ప్రశ్నిస్తున్న కారణంగానే రాహుల్ గాంధీ పై ఇలా కుట్ర పూరిత చర్యలు తీసుకుంటున్నారని, పార్లమెంట్ నిబంధనలనూ మీరారని ఆరోపించారు. ఈ చర్యలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని ప్రజాక్షేత్రం లోకి వెళ్లి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి తీరుతామని వారు అన్నారు.

అచ్చంపేట : ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహూల్ గాంధీ పై అనర్హత వేటు, పరువు నష్టం కేసులో ఇరికించడం దారుణమని కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట మండల అధ్యక్షులు దొడ్ల నర్సయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏఐసీసీ నేత రాహూల్ గాంధీ 2019 కర్ణాటక ఎన్నికల్లో నీరవ్ మోదీ, లలిత్ మోదీలను ఉద్దేశించి బ్యాంకులను దోచేవారి గురించి మాట్లాడడం తప్పు ఎలా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన ఎండీ గౌస్ పాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ధరూర్ : ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహూల్ గాంధీ పై అనర్హత వేటు, పరువు నష్టం కేసులో ఇరికించడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత

ధరూర్ : కేటీదొడ్డి మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెం దిన నర్సమ్మ మృతిచెందారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రైతు బీమా చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు.

ఏప్రిల్ 5న జరిగే యాత్రను విజయవంతం చేయాలి

పెంట్లవెల్లి : మండలంలోని జేటప్రోల్ నుంచి ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని జెండా ఊపి ప్రారంభించిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అన్ని గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రజలను చైతన్యం పరుస్తూ బైకు ర్యాలీని నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కురుమయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, మండల నాయకులు ఎల్లగౌడ్, గోపాల్, విష్ణు,రాజు కృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారానికి మంచి స్పందన

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ నియోజకవర్గం లోని నార్లాపూర్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. మాజీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కటికనేని మధుసూదన్ రావు స్వగ్రామమైన నార్లపూర్ గ్రామానికి వెళ్లి ఆయన సమాధి వద్ద పూలమాలలు, వేసి ఘనంగా నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయనతోపాటు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, కోడేరు మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, పెద్దకొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు మై బూస్, పెంట్లవెల్లి మండల పార్టీ అధ్యక్షులు లింగస్వామి,సుధాకర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

గట్టు : విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటన మండలంలోని శనివారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ రామచంద్ర కథనం మేరకు.. గ్రామానికి చెందిన చిన్న దేవన్న (30) సంవత్సరాలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. శనివారం ఉదయం 5 గంటలకు చాయ్ తాగడానికి బస్టాండ్ వెళ్లారు. అక్కడ కిరణం షాప్ వెనకాల కూర్చుంటుండగా ప్రమాదవశాత్తు ఎర్త్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు భార్య శశికళ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామచంద్ర తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.